# తెలివికల దొంగలు

రచన :
శ్రీ రేగులపాటి కిషన్ రావు.

( గత సంచిక తరువాయి )

లంచాలు ఇచ్చే కంట్రాక్టర్లు, లంచాలు పుచ్చుకునే ఇంజనీర్లు దొంగలు కాదంటారా?...రోగులకు రంగు నీళ్ళు పోసి ప్రభుత్వంవారు పంపిన మందులను అమ్ముకొని డబ్బు సంపాదించే డాక్టర్లు దొంగలు కాదా?... అత్యవసర సరకులు దాచి దేశములో కృత్రిమ కరవు సృష్టించి అధిక లాభాలు గడించే వ్యాపారస్తులు దొంగలు కాదంటారా? విశ్రాంతి లేకుండా పాలేర్ల చేత పని చేయించుకొని వారి శ్రమ ఫలితాన్ని దోపిడీ చేసే భూస్వాములు దొంగలు కాదంటారా?... జీతానికి తగినంత పనిచేయని ప్రభుత్వోద్యోగులు మాత్రం దొంగలు కాదంటారా? లంచం పుచ్చుకొని అవినీతి పనులు చేసేవారు దొంగలు కాదంటారా? బలవంతులు బలహీనులను అణచివేయడం లేదా?

"నువ్వన్నట్లు వీళ్లందరూ ఒక రకమైన దొంగలే, కాదనను. కాని నువ్వు చేస్తున్న దేమిటి? దౌర్జన్యం. దౌర్జన్యంతో డబ్బు సంపాదించి జీవితం గడిపే నీకు ఆశయాలున్నాయంటే నే నెలా నమ్మేది?"

"డాక్టర్ నేను చెప్పేది వినండి. మేము తోటి వారి శ్రమ శక్తిని దోపిడీ చేసి ధనవంతులవుతున్న వారిని, అన్యాయంగా లాభాలు ఆర్జించి ధనికులవుతున్న వారిని బెదిరించి డబ్బు సంపాదించి, ఆ డబ్బులో కొంత భాగం పేద ప్రజలకు పంచిపెడుతాం. నిరుపేదలను, అమాయిక ప్రజలను మేమెప్పుడూ బాధించము. పేద ప్రజల కష్టాలను రూపుమాపుటకు, నవసమాజము నిర్మించాలన్న ఆశయం మాకుంది."

"నాగరాజు గారూ! నవసమాజం నిర్మించాలన్న కోరిక నాలోనూ వుంది. కాని నవసమాజం నిర్మించడానికి అనుసరించవలసిన పద్ధతి మాత్రం కాదు. ప్రజలలో నున్న అజ్ఞానాన్ని తొలగించాలి. నిరుపేదలలో చైతన్యం కలిగించాలి. నవసమాజ నిర్మాణానికి శాంతియుత సమరం సాగించాలి. దోపిడీ విధానాన్ని అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించగలిగితే ప్రజలందరూ సుఖపడడానికి అవకాశముంది."

"శాంతియుత సమరంతో నవ సమాజ నిర్మాణం కాగలదని మీరు నమ్ముతున్నారా? అసాధ్యం డాక్టర్, అసాధ్యం. అందుకే దౌర్జన్యంతో నవ సమాజ నిర్మాణానికి పాటుపడుతున్నాం. మీ రిప్పుడు నాకు వైద్యం చేయకపోతే చచ్చిపోతాను. నవ సమాజ నిర్మాణంకోసం పాటుబడే దళంలో ఒక వ్యక్తి తక్కువవుతాడు" నాగరాజు బాధగా అన్నాడు.

నాగరాజు కనులలోనుండి కన్నీరు కార సాగింది. అతని ముఖంలో దీనత్వం చోటు చేసుకొంది.

ఆ క్షణములో నాగరాజు ముఖము చూడగానే ప్రేమసాగర్ రావుకు జాలి వేసింది.

"నాగరాజు గారూ! మీకు వైద్యం చేస్తాను. కానీ ఒక్క షరతు, నవ సమాజ నిర్మాణం కోసం దౌర్జన్యంతో కాకుండా శాంతియుతంగా పాటుబడుతానని మాట ఇవ్వండి"

"అలాగే" నాగరాజు ప్రేమసాగర్ రావు చేతిలో చేయివేసాడు.

ప్రేమసాగర్ రావు మందుల పెట్టెలో నుండి ఒక సీసా తీసి నాగరాజుకు వైద్యం చేయడం ప్రారంభించాడు.

కంట్రాక్టర్ భుజంగరావు నలభైవేల రూపాయలతో మర్రిచెట్టు దగ్గరకు వచ్చాడు. కారు దిగి మర్రి చెట్టు తొఱ్ఱలోకి తొంగి చూశాడు. ఆ తొఱ్ఱలో ఏదో కాగితం కనిపించింది. అతడా కాగితాన్ని బయటకు తీసి చదువనారంభించాడు.

"వెలుగుదొంగ భుజంగం! వచ్చావా! డబ్బు తెచ్చావా! ఈ మర్రిచెట్టుకు తూర్పుదిశలో సుమారు రెండువందల పది మీటర్ల దూరములో ఒక బూరుగు చెట్టు వుంది. ఆ చెట్టు ప్రకాంశము నానుకొని ఉత్తర దిశలో భూమిలోపల చిన్న ఖాళీ ఇనుప పెట్టె పాతి పెట్టబడివుంది. నువ్వు తెచ్చిన డబ్బును ఆ పెట్టెలో పెట్టి మళ్లీ అదే స్థానములో పాతిపెట్టి వెళ్ళిపో,

మేము ఆ డబ్బు తీసుకొన్న వెంటనే నీ సోదరుణ్ణి విడిచి పెడుతాం.

ఇట్లు
చీకటి దొంగలు.

భుజంగ రావు బూరుగుచెట్టు క్రిందికి వెళ్లాడు. భూమిలో పాతిపెట్టబడియున్న ఇనుపపెట్టెను బయటకు తీసి డబ్బుపెట్టి మళ్ళీ దానిని యథాస్థానములో పాతిపెట్టి తిరిగి రోడ్డు పైకి వచ్చి కారులో కూర్చుండి వరంగల్ వెళ్ళిపోయాడు.

ఆనాటిరాత్రి పదిమంది దొంగలు బూరుగుచెట్టు వద్దకు వచ్చి చెట్టుక్రింద పాతిపెట్టబడియున్న ఇనుపపెట్టెను బయటకు తీసి డబ్బు తీసుకొని వెళ్ళిపోయారు.

"మిస్టర్ ప్రేమసాగర్ రావు! మీ అన్నయ్య ద్వారా మాకు డబ్బు ముట్టింది. ఆ డబ్బులో చాలా భాగం పేదప్రజలకు పంచి పెట్టాం. ఇక నిన్ను విడుదల చేస్తున్నాం" అన్నాడు దొంగల నాయకుడు.

యాభై వేల రూపాయలను పాతిక మంది దొంగలు పంచుకున్న విషయం ప్రేమసాగర్ రావుకు తెలియదు.

అతడు దొంగలను అభినందించాడు.

దొంగల నాయకుడు ప్రేమసాగర్ రావు కండ్లకు బట్ట కట్టాడు. ఇద్దరు దొంగలు ప్రేమసాగర్ రావును పట్టుకొని కొండ క్రిందికి దిగి వచ్చారు. అడవిలో చాలా దూరం నడిచి ఒక గుట్ట దగ్గరకు వచ్చారు. ఓ దొంగ ప్రేమసాగర్ రావు కండ్లకు కట్టిన బట్టను విడిచాడు. అప్పుడు ప్రేమసాగర్ రావు కండ్లకు అస్తమిస్తున్న సూర్యుడు కనిపించాడు.

నాగరాజు తన చేతిలోనున్న టార్చిలైటు ప్రేమసాగర్ రావు కిచ్చి అన్నాడు "ఇక వెళ్ళండి!"

(సంపూర్ణం)

No. 4964

పవర్‌వారి మూడు రత్నములు

• పవర్ స్నేహాల్ • పవర్ స్నబ్యూటి

మా ప్రత్యేక తయారింపులు : • మాచ్ లెస్ • ఫ్లైలెట్ • పవర్ ఇంటర్‌లాక్
• బాలాజీ ఫేన్సీ జెట్టీలు మరియు కలర్ శర్టులు.




ఇవిగో !...
మీకు హాయినిచ్చే
బ్రైట్ లుక్ బ్రేసరీస్



బనియన్ల తయారీలో... ఇదొక అపూర్వ కానుక...

- కెమి బనియన్లు -

వివరములకు :— Phone : 20810

POWER HOSIERIES, Tirupur-638 604.